## సణుగుడు

2వ పేజీ తరువాయి

వేరే సమావేశాలలో బిజీగా వున్నారని ఎంత సర్దిపెట్టచూసినా జనానికి అర్థమై పోయింది; లోపల లుకలుకలు జాస్తి కావడమే కారణమని. ఆ క్లిష్ట పరిస్థితిలో నేర్పుగా, ఏ మాత్రమూ లోపాలు బయట పడకుండా నెట్టుక వచ్చేశారు వెంకయ్య నాయుడు.

రెండోరోజు కూడా అదే పరిస్థితి. వాజ్‌పాయి మళ్లీ అలిగాడు. ఉదయం 9.30గంటల సమయంలోనే ఢిల్లీకి తిరిగి వెళ్లిపోవడానికి సిద్ధమయ్యాడు. పోలీసుకు సందేశం వెళ్లింది - ట్రాఫిక్ నిలిపి ఎయిర్ పోర్టుకు దారి వదలమని. ఇది తెలిసి వెంకయ్యనాయుడు పరిగెత్తుక వచ్చాడు. చాలా సేపు బుజ్జగించాడు. కాని వాజ్‌పాయి వినిపించుకొన్నట్లు లేదు. 10.30 గంటల సమయంలో మరొకసారి రాజ్ భవన్ రోడ్లో ట్రాఫిక్ నిలిపివేశారు - ప్రధాని ఎయిర్‌పోర్టుకు వెళ్లడానికి. లోపల ఏమి జరిగిందో తెలియదు కాని - చిట్ట చివరకు 11.00గంటల సమయంలో ప్రధాని అతికష్టం మీద వైస్రాయ్ హోటల్‌కు వెళ్లడానికి సిద్ధ పడ్డాడు.

సమావేశంలో ఎన్నికల తీర్మానం చేయించడంలోనూ ఇదే ప్రతిష్టంభన. మల్లగుల్లాలు పడి, పడి ఆఖరు క్షణంలో తీర్మానం చేశాడు.

ఇంతటి సంక్లిష్ట స్థితిలో మరెవరైనా ఉండి వుంటే బిజెపి అంతర్గత కుమ్ములాటలు రచ్చకెక్కడం గ్యారంటీ. కానీ వెంకయ్యనాయుడు ఏ పాట్లు పడ్డాడో, ఎవరెవరి కాళ్లు, గడ్డాలు పట్టుకొని బ్రతిమిలాడాడో, ఎవరికి ఏ కథలు చెప్పి నచ్చ చెప్పాడో తెలియదు కాని - చిన్న శబ్దం కూడా బయటకు రాకుండా సమావేశాలు ముగించి వేశాడు.

ఎంతో రాజకీయ చాతుర్యం, చాణుక్యం ప్రదర్శించి వుంటే తప్ప, ఇది సాధ్యం కాదు. కేవలం అదృష్టంతో ఆ పదవిలోకి వచ్చివుంటే అది వీలు కాదు. స్వతహాగా మేధస్సు, నేర్పరితనం, గంభీర్యత ఉన్నప్పుడే అది సాధ్యం. అంత రాజకీయ నైపుణ్యం ఆయన ఎప్పుడు సంతరించుకున్నాడో మనకు తెలియదు కాని - ఈ సభలు మాత్రం ఆయన ప్రతిష్టను, స్థాయిని అమాంతం ఆకాశానికి పెంచివేశాయి. పదవి వల్ల తనకు కాకుండా తన వల్ల ఆ పదవికి గౌరవం, గుర్తింపు తెచ్చాడు వెంకయ్య నాయుడు. ఆయన రాజకీయ ప్రతిభ ఒక్క నెల్లూరీయులకే కాదు, యావత్ ఆంధ్ర ప్రజానీకానికి గౌరవం, గర్వదాయకం.

## బస్ యాత్ర

2వ పేజీ తరువాయి

యణారెడ్డి సభలు నిర్వహించారు. నారాయణరెడ్డి ప్రమేయం సభకు ఏర్పాట్ల వరకే పరిమితం. జన సమీకరణ పెంచలయ్య తీసుకొని వుండవలసింది. కానీ ఆయన దూరంగా తిరిగారు. దాని ఫలితమే కాబోలు - వేదిక మీద కూడా ఆయనకు పెద్దగా అవకాశం దొరకలేదు.

ఈ రెండు సభలలో మాజీ ఎంపి. వింతా మోహన్ పాల్గొనడం విశేషాలలో కెల్లా విశేషం. సాధారణంగా ఇటువంటి కార్యక్రమాలకు రాడు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలను పెద్దగా పట్టించుకోడు. ఆయన రాజకీయం సమస్తం ఢిల్లీలోనే నడుస్తుంది. ఇక్కడ ఎందరెన్ని మాట్లాడుకున్నా అక్కడకు వెళ్లేసరికి వింతా మోహన్ మాటే చెలామణి కావడం ఎన్నోసార్లు జరిగింది. అందువల్ల ఆయన స్థానిక నేతలను పట్టించుకోడు, కార్యక్రమాలలో పాల్గొనడు. కాని గులాం నబీ ఆజాద్‌ను చూసి భయపడినట్లున్నాడు. బుద్ధిమంతుడు వలె బస్సెక్కి తిరిగాడు.

## ఇదేం దురాచారం

7వ పేజీ తరువాయి

రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 180 మంది చెస్ ప్లేయర్లు పాల్గొనడం ఒక విశేషమైతే - అందులో అంతర్జాతీయ రేటింగ్ కల్గిన వారు 23మంది వుండడం మరీ గొప్ప విశేషం. చాలా మంది జాతీయ స్థాయి క్రీడాకారులు, తమిళనాడు రాష్ట్ర ఛాంపియన్ కూడా హాజరయ్యారు. అంతర్జాతీయ రేటింగ్ కల్గిన, విజయవాడకు చెందిన వినయ్‌కుమార్ ఈ పోటీలలో ప్రథమ స్థానం సంపాదించాడు. ఆ యువకుడికి అల్లూరు ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి గారు తన ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున 5,600 రూపాయలు బహుమతిగా ఇచ్చారు. ద్వితీయ స్థానం పొందిన హైదరాబాదుకు చెందిన శేషుకు టిఎంఆర్ హేచరీస్ టీద మస్తానయ్య 4,600 రూపాయలు కానుకిచ్చారు. తృతీయ స్థానం కూడా హైదరాబాద్ వాసిదే; డి.వి.గణేష్ అనే ఆ క్రీడాకారుడికి షేక్ జరీఫ్ 3,600 రూపాయలు ఇచ్చారు. నెల్లూరు జిల్లా క్రీడాకారులలో సుమన్, విజయకుమార్, హరీష్ బహుమతులు పొందారు.

ఈ పోటీల నిర్వాహకులు - వింజమూరు చంద్రశేఖర్, వాసు, సుమన్, హమీద్. అంత చిన్న పల్లెటూళ్లో అంత పెద్ద ఆటను దిగ్విజయంగా నిర్వహించినందుకు వారిని అభినందిస్తున్నాము.

## గూడూరు

7వ పేజీ తరువాయి

వంటి చిన్న టౌన్‌లకు విస్తరించాయి.

గూడూరుటౌన్‌లోని రాజవీధి, మునిసిపల్ కార్యాలయ వీధులలోని ఇంటర్నెట్ కేఫ్‌లలో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నది. బ్లూ ఫిల్ములు చూడాలంటే - సైట్ నిర్వాహకులకు క్రెడిట్ ద్వారా డబ్బు చెల్లించాలి. ఇంటర్నెట్ కేఫ్ యజమానులు ఆ డబ్బు చెల్లించి; ఆ సైట్‌లను అందుబాటులోకి తెచ్చి; గంటకు వంద రూపాయల లెక్కన తమ దగ్గరకు వచ్చేవారి నుంచి వసూలు చేసి లాభాలార్జిస్తున్నారు. దానితో ఈ కేఫ్‌లు యువతీ, యువకులతో కిటకిటలాడిపోతున్నాయి. వారు నైతికంగా, మానసికంగా పతనమై పోతున్నారు.

ఇంటర్నెట్ సైట్‌లపై ఏ ప్రభుత్వానికి నియంత్రణ లేదు. కానీ పోలీసు తలచుకొంటే వీటిని అదుపు చేయడం పెద్ద కష్టం కాదు. స్థానిక డిఎస్‌పి కార్యాలయం ప్రక్కనే వుండే కేఫ్‌లో సైతం ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నా - దానిపై పోలీసుల కన్ను పడక పోవడం విచారకరం. పోలీసులు వీటిపై కన్నెర్ర చేయకుంటే చాలా అనర్థాలు తప్పవు.

## కండ్లేటి నీళ్లు

7వ పేజీ తరువాయి

సర్ వి.నారాయణరావు - మన శారీరక, మానసిక, నైతిక బలాలను ప్రజా సేవ, సంఘ శ్రేయస్సుకు వుపయోగించాలని కోరారు. బాల వికాస వేదిక జిల్లా కన్వీనర్ ఎం.సుబ్బారెడ్డి - వివేకానందుడి సందేశాలు చదివి అర్థం చేసుకొంటే, పరోపకార గుణం, దయార్ద్ర హృదయం, సామాజిక సేవాభిలాష అబ్బుతాయని చెప్పారు. గ్రంథాలయ రీడర్స్ ఫోరం సభ్యుడు టి.రామమూర్తి - భాష, లింగ, మత, కుల భేదాలు విస్మరించి దేశ పురోభివృద్ధికి సంకల్పించడమే వివేకానందుడికి నిజమైన నివాళి అన్నారు. గ్రంథాలయ కమిటీ కార్యదర్శి టి.వి.వెంకట సుబ్బయ్య - స్వాగత, వందనాలు చెల్లించారు.



